బయ్యారం: బురదతో ఉన్న కోటగడ్డ రహదారి

మహబూబాబాద్ రూరల్: బురద రోడ్డుపై నాట్లు

గార్ల: జంగాలకాలనీలో రోడ్డుపై నాట్లు

రహదారులు అస్తవ్యస్తం

- బురదమయం.. భారీ గుంతలు
- వర్షాలకు ప్రమాదకరంగా రోడ్లు
- నిరసన తెలుపుతున్న స్థానికులు

డోర్నకల్: రోడ్డుపై గుంతల్లో నిలిచిన వర్షపు నీరు, బురదమయంగా రోడ్డు, భారీ గుంతలు

బయ్యారం/మహబూబాబాద్ రూరల్/గార్ల/డోర్నకల్, జూలై 31: ఇటీవల వారం రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని పలు గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. చాలాచోట్ల బురదమయం కాగా, గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిలిచి ప్రమాదకరంగా ఉన్నాయి. బయ్యారం మండలం కోటగడ్డలో రహదారి సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని సెంటర్ నుంచి బయ్యారం (వయా సత్యనారాయణపురం శివారు, దామకి చెరువు) వరకు నాలుగు కిలోమీటర్ల ఆర్‌అండ్‌బీ రహదారి నిర్మాణం కోసం ఎస్‌టీఎస్‌డీఎఫ్ నుంచి రూ.2.40 కోట్లు మంజూరు కాగా గత ఏడాది అక్టోబర్‌లో పనులు ప్రారంభించారు. ఇప్పటికీ పూర్తి కాకపోవటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనుల సీజన్ కావటంతో పొలం పనులకు యూరియా బస్తాలతో వెళ్తున్న రైతులు అవస్థలు పడుతున్నారు. బురదమయంగా మారటంతో గ్రావెల్ పోయించాలని కొన్ని రోజులుగా ఆర్‌అండ్‌బీ అధికారు లు, కాంట్రాక్టర్‌కు పలుమార్లు చెప్పినా పట్టించుకోవటంతో లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

బురద రోడ్డుపై నాటువేసి నిరసన

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు మిలటరీ కాలనీలో ఉన్న రోడ్డు బురదమయంగా మారింది. దీంతో బుధవారం కాలనీవాసులతో కలిసి వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ చిన్న పాటి వర్షానికే మట్టి రోడ్లు బురదగా మారి స్థానికులు, విద్యార్థులకు ఇబ్బందవుతోందన్నారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సీడీఎఫ్ నుంచి, మున్సిపాలిటీ నుంచి నిధులను మంజూరు చేసి సీసీ రోడ్లు వేయించాలని డిమాండ్ చేశారు. సత్యనారాయణ, నాగలక్ష్మి, సలీమా, శ్రీలత, శంకర్ పాల్గొన్నారు.

జంగాలకాలనీలో..

గార్ల మండలం ముల్కనూర్ గ్రామ పంచాయతీ జంగాలకాలనీ రోడ్డు బురదమయమైంది. దీంతో స్థానికులు నాటు వేసి నిరసన తెలిపారు. బురదలో నడవాలంటే ఇబ్బంది పడుతున్నట్లు వాపోయారు. పంచాయతీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని జంగాలకాలనీ వాసులు అంటున్నారు.

బుద్దారం-డోర్నకల్ రోడ్డులో భారీ గుంతలు

బుద్దారం నుంచి డోర్నకల్ పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. అడుగు అడుగునా రోడ్డు దెబ్బతినడంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కనీస మరమ్మతులు చేయించే నాథుడు లేడు. ఇటీవల కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు భారీ వాహనాలు తిరిగి మోకాలి లోతు గుంతలు పడ్డాయి. బుద్దారం గ్రామస్తులు, విద్యార్థులు రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల వల్ల వాహనాలు జారి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు తక్షణమే స్పందించి మరమ్మతు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దవాఖానలో వైద్య సిబ్బందిని నియమిస్తా

- సీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్
- 'నమస్తే' కథనానికి స్పందన

గార్ల సీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

గార్ల, జూలై 31: ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సిబ్బందిని నియమిస్తామని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అధికారులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. 'అందని సర్కారు వైద్యం' శీర్షికన ఈనెల 30వ తేదీన నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ స్పందించారు. సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామని చెప్పారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరుకావాలని, లేని పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 30 పడకల ఆస్పత్రిలో ఒకే ఒక్క వైద్యుడు ఉన్నందున రోజూ 200 ఓపీ చూడటం ఇబ్బందిగా ఉందని, వారికి వైద్యం చేయడం మరింత కష్టమని తెలిపారు. వైద్యుల నియామకంపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరితో మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు విద్యుత్ మోటర్, మరుగుదొడ్లకు తలుపులు సరిగా లేవని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. రాంపురం పాకాల ఏటి నీళ్ల ప్రవాహాన్ని పరిశీలించారు. సీపీఎం, సీపీఐ నాయకులు రాంపురం, మద్దివంచ గ్రామ ప్రజలు హైలెవల్ బ్రిడ్జి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ రవీందర్, సీహెచ్‌సీ వైద్యాధికారి హనుమంత రావు, పంచాయతీ కార్యదర్శి కిషన్ పాల్గొన్నారు.

కూలిపోయి ఏడాదాయె..

ఎగిరిపోయిన శ్మశానవాటిక, కంపోస్ట్ యార్డు రేకులు

కూలిపోయిన కంపోస్ట్‌యార్డు రేకులు

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారం స్టేజీ పంచాయతీ పరిధిలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన శ్మశానవాటిక, కంపోస్టు యార్డుపై రేకులు ఏడాది క్రితం కూలిపోయాయి. సంబంధిత అధికారులు ఇప్పటివరకు సరిచేయలేదు. దీంతో అంత్యక్రియలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. కాగా, గ్రామంలోని చెత్తను కంపోస్ట్ యార్డులో వేయకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ చెత్త ఉంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి రేకులు సరిచేయాలని కోరుతున్నారు.

317జీవోపై కాలయాపన చేయొద్దు

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : ప్రభుత్వం 317 జీవోపై కాలయాపన చేయొద్దని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఈ జీవోపై ఎన్నో ఆశలతో వారి సొంత జిల్లాలకు వెళ్లాలని ఎదురుచూస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 3న సబ్ కమిటీ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల అందరు తమ వివరాలను అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం జాప్యం చేయకుండా ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను అరెస్ట్ చేయకుండా రెగ్యులర్ చేయాలని కోరారు.

'ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం'

కేసముద్రం, జూలై 31: సివిల్ సప్లయీస్ కార్మికుల సమస్యలపై హైదరాబాద్‌లో ధర్నాకు వెళ్తున్న ఏఐటీయూసీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు చొప్పరి శేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న కార్మికులను అరెస్ట్ చేసి ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అవలంభిస్తోందని ఆరోపించారు. లక్ష్మీ నరసయ్య, శ్రీను, రాజు, బిచ్చు, గణేశ్‌ను బుధవారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేసి సొంత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కారించాలి

కురవి, జూలై 31: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో ఆర్డినేటర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. బుధవారం నేరడ జడ్పీహెచ్ఎస్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మరుగుదొడ్లు సరిపడ సంఖ్యలో లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. 100 మంది విద్యార్థులకు నాలుగు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. తక్షణమే అదనపు మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కొలిపాక రవీందర్, స్వప్న, సునీత, రేష్మ, రమేష్, సునీల్, చంటి పాల్గొన్నారు.

'నవోదయ' ప్రవేశాల దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : జవహర్ నవోదయ విద్యాలయం మామునూరులో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పూర్ణిమ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. వయస్సు 01-05-2013 నుంచి 31-07-2015 మధ్య జన్మించి ఉండాలని, అర్హులైన వారు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 79810 17658 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలు పెంచాలి

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

గార్ల, జూలై 31: ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు సంఖ్య పెంచాలని డీఎంహెచ్‌వో కళావతిబాయి అన్నారు. బుధవారం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గోపాలపురం సబ్‌సెంటర్‌ను పరిశీలించారు. ఆస్పత్రి నిర్వహణ రికార్డులను పరిశీలించారు. గర్భిణుల వివరాలను 12వారాలు నమోదు చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. గోపాలపురం హైస్కూల్ విద్యార్థికి కాంజినెంటల్ హార్ట్ డిసీస్ కేసు గుర్తించామని, విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ హెచ్ఎన్ఓ మంగమ్మ, డాక్టర్ సాయిలక్ష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డీసీఈబీ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ (డీసీఈబీ) నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం జిల్లాలోని ఎంఈవోలు, ప్రధాన ఉపాధ్యాయుల సమావేశం పట్టణంలో ఏర్పాటు చేయగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఈ కమిటీని నియమించారు. డీసీఈబీ కార్యదర్శిగా కురవి మండలం నేరడ ఉన్నత పాఠశాల హెచ్ఎం వాంకుడోతు బాలాజీనాయక్, అసిస్టెంట్ సెక్రటరీగా కేసముద్రం మండలం బేరువాడ పాఠశాలలో ఎస్‌జీటీ సతీష్, పాఠశాల హెచ్ఎంలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీ జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ కోసం మూడేళ్లు పనిచేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ, పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్ ఈ కమిటీ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మాట్లాడుతున్న డీఈవో రామారావు

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదవటం, రాయడం నేర్పించాలని సూచించారు. అన్ని సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పెంచేలా చూడాలని, పదోతరగతి వార్షిక పరీక్షల్లో 10 జీపీఏలను సాధించేలా చేయాలన్నారు. ఇంగ్లిష్ స్టేట్ రిసోర్స్‌పర్సన్ బయగాని రామ్మోహన్, బీ సత్యనారాయణ, జిల్లా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

డోర్నకల్, జూలై 31: మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ తల్లి నాగమ్మ (70) బుధవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. వార్డు కౌన్సిలర్లు పోటు జనార్థన్, బోరగల్ల శరత్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు కొత్త వీరన్న, కాలా యశోధర్ జైన్, తేజావత్ రమేశ్, ఇంజం కృష్ణయ్య, సతీశ్, గౌస్ వీరయ్య, రాము, రహీం, విక్కి పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌పైనే పార్కింగ్

గూడూరు, జూలై 31: జాతీయ రహదారి పైనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఎన్‌హెచ్-365పై స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి యూనియన్ బ్యాంకు, ఇతర షాపుల వద్ద రోడ్డుపై వాహనాలను నిలుపుతున్నారు. దీంతో ఈ ప్రాంతం నుంచి వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, పీపీకి ఘన సన్మానం

పీపీని సన్మానిస్తున్న ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : కోర్టు డ్యూటీ ఆఫీసర్ నవీన్‌కుమార్, పీపీ చిలకమర్తి వెంకటేశ్వర్లును బుధవారం ఎస్పీ ఆఫీస్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ఇటీవల డోర్నకల్ మండల గంజాయి కేసులో పట్టుబడిన నిందితుడికి తమ వాదనతో శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకర్తి వెంకటేశ్వర్లు, గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 20 ఏళ్లు, రూ.2లక్షల జరిమానా పడేలా కోర్టుకు సాక్ష్యాలను ప్రవేశపెట్టడంలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ నవీన్‌కుమార్ ప్రదర్శించినట్లు తెలిపారు. డీఎస్పీ తిరుపతిరావు, సీఐ ఉపేందర్, ఎస్సై పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

రాజుసుకన్య దంపతులను సత్కరిస్తున్న ఎంఈవో రాము, ఉపాధ్యాయులు

తొర్రూరు, జూలై 31: సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని ఎంఈవో గుగులోత్ రాము అన్నారు. స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చొల్లేటి రాజుసుకన్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం సరిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజుసుకన్యను తోటి ఉపాధ్యాయులు, స్థానికులు ఘనంగా సత్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సునీత, సంధ్యారాణి, ప్రవీణ్‌కుమార్, శిరీష, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు కొలుపుల శ్రీనివాస్, పీటీపీఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

కురవి, జూలై 31: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం కురవి ఏకలవ్య మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు నూతన చట్టాలు, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థుల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, షీ టీమ్ గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు ఒంటరిగా వెళ్లినప్పుడు ఏదైనా సమస్య వస్తే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ-సేఫ్ యాప్‌ను ఉపయోగించాలన్నారు. డీఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ శకరయ్య, ఎస్సై గోపి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలను నియంత్రించాలి

మహబూబాబాద్ రూరల్/గార్ల/కేసముద్రం/గూడూరు, జూలై 31 : మహబూబాబాద్ మండలం కంబాలపల్లి జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులో రూరల్ ఎస్సై దీపికరెడ్డి మాట్లాడారు. సైబర్‌నేరాలను నియంత్రించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలన్నారు. వ్యక్తిగత ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని, సైబర్‌నేరాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి చెప్పాలన్నారు. గార్ల కేజీబీవీలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై జీనత్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీ, ఆధార్ నంబర్ వంటివి ఇతరులకు చెప్పొద్దని సూచించారు. కేసముద్రం విలేజీ హైస్కూల్ విద్యార్థులకు పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మురళీధర్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గూడూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ బాబూరావు మాట్లాడారు. ప్రభుత్వం బాలికలకు కల్పించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ సీఐ వెంకటేశ్వర్లు, షీ టీమ్ ఎస్సై సునంద పాల్గొన్నారు.

ఎస్సై కుషాల్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఏటీఎస్ నాయకులు

ఎస్సైకి ఏటీఎస్ నాయకుల సన్మానం

కొత్తగూడ, జూలై 31: నూతనంగా ఎస్సై కుషాల్‌కుమార్‌ను బుధవారం ఏటీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేశారు. ఏటీఎస్ జిల్లా నాయకులు కల్తి ఎల్లయ్య, చాట్ల పొట్టయ్య, కల్తి ఆనందరావు, చాట్ల నాగేశ్వర్ రావు, సిద్దబోయిన నాగేశ్వర్‌రావు, చుంచ మహేందర్, మోకాళ్ల సమ్మయ్య, బర్ల రవి పాల్గొన్నారు.

ఎస్సీని కలిసిన పదోన్నతి ఎస్సైలు

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఏఎస్సైగా పనిచేసిన లింగయ్య, టాస్క్‌ఫోర్స్‌లో ఏఎస్సైగా పనిచేసిన వెంకటరమణ ఎస్సైలుగా పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. ఈమేరకు వారు బుధవారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

ఉయ్యాలవాడలో రోడ్డుకు మరమ్మతు

డోర్నకల్, జూలై 31: భారీ వర్షాలకు మండలంలోని ఉయ్యాలవాడలో రోడ్డు బురదమయం కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన తాళ్లూరి హనుమ రోడ్డుపై డస్ట్ పోసి మరమ్మతు చేశారు.

పరామర్శ

గార్ల, జూలై 31: మండలంలోని పుల్లూరు మాజీ ఉప సర్పంచ్ బానోత్ సురేశ్ తండ్రి సక్రం(70) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గార్ల పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు నాగేశ్వ రావు, జాటోత్ రమేశ్, మోతీలాల్, ముత్తయ్య, లింగాల నగేశ్ పాల్గొన్నారు.

డ్రెయినేజీల్లో చెత్త తొలగించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 31 : మున్సిపాలిటీ పరిధి 27, 28 వార్డుల్లోని డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్‌రావు, పట్టణ ఉపాధ్యక్షుడు చుక్కల నరేశ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాలకు డ్రెయినేజీల్లో చెత్త జామై, మురుగునీరు రోడ్లపై పారుతోందని, దుర్వాసన వస్తోందని తెలిపారు. బెస్త బజార్‌లో గుంతలు పడిన రోడ్డును మరమ్మతు చేయించాలని కోరారు.

17 మంది బైండోవర్

నర్సింహులపేట, జూలై 31: గుడుంబా తయారీ, నల్లబెల్లం అమ్మకంతోపాటు అక్రమ మద్యం అమ్ముతున్న 17 మందిని ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ నాగరాజు ముందు బైండోవర్ చేశారు. రూ.2లక్షల వ్యక్తిగత పూచికత్తుపై బైండోవర్ చేశారు. వారు మరోసారి పట్టుబడితే జరిమానా తప్పదని హెచ్చరించారు.

వెంకట్‌రెడ్డి సేవలు మరువలేనివి

వెంకట్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆర్ఎం

తొర్రూరు, జూలై 31: ఆర్టీసీకి బద్దం వెంకట్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివి నవి ఆర్టీసీ రీజియన్ మేనేజర్(ఆర్ఎం) విజయభాను అన్నారు. బుధవారం తొర్రూరు డిపో పరిధిలో వెంకట్‌రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా డిప్యూటీ ఆర్ఎం మాధవరావు, ఆర్టీసీ తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతితో కలిసి సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. జూలైలో తొర్రూరు డిపో ఉద్యోగులు, కండక్టర్లు, డ్రైవర్లు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎస్‌టీఐ రజితారెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏ వాటాదారుల సమస్యలను పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

తొర్రూరు, జూలై 31: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏ వాటాదారులు బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి గ్రామాల్లో వీఆర్ఏలు, తండ్రులు వారి వారసులు సమాన వాటాదారులుగా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది జూలూరు ఆర్డీవో, తహసీల్దార్లు వీఆర్ఏ పట్టాదారులు, వాటాదారులకు నోటీసులు ఇచ్చి పిలిపించారని తెలిపారు. తమకు ఉద్యోగమే కావాలని నాడు చెప్పగా తాము బాధ్యత తీసుకుంటామన్నారని, కానీ ఇప్పుడు అడిగితే తమకు సంబంధం లేదంటున్నారని వాపోయారు. తమకు రావాల్సిన జీతం డబ్బులు, వాటా తమకు ఇప్పించాలని కోరారు. వీఆర్ఏ వాటాదారులు షేక్ షరీఫ్, చెట్టబోయిన రామచంద్రు, చెట్టబోయిన సంతోష్, నిజాం, రవీందర్, సాయి, హుస్సేన్, జానీ, సైదా, మొయినోద్దీన్, ఖాసీం పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

రైతులతో మాట్లాడుతున్న ఎస్ఈ నరేశ్

పెద్దవంగర, జూలై 30: విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ జే నరేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్‌శాఖ పొలం బాట కార్యక్రమంలో భాగంగా రైతులతో మాట్లాడారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, రైతులు సమస్యలను తెలియజేయాలన్నారు. రైతులు వ్యవసాయ క్